# भारत का राजपत्र
# The Gazette of India

భారత రాజపత్రము

असाधारण

EXTRAORDINARY

అసాధరణ

भाग XVI अनुभाग 1

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकरण द्वारा प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | गुरूवार | १८ जुलाई, २०१९ | आषाढ़ | खंड |
| No.1 | New Delhi | Thursday | 18 July, 2019 | Ashada | Vol.1 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారం | 18 జూలై, 2019 | ఆషాఢము | సంపుటము.1 |


MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 20th June, 2019

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Central Universities Act, 2009 (25 of 2009), (2) The Nalanda University Act, 2010 (39 of 2010), (3) The Prohibition of Employment as Manual Scavengers and their Rehabilitation Act, 2013 (25 of 2013) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) కేంద్రీయ విశ్వవిద్యాలయముల చట్టము, 2009 (2009లోని 25వ చట్టము), (2) నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2010 (2010లోని 39వ చట్టము), (3) హస్త పారిశుధ్యపని చేయువారిగా ఉపాధిని కల్పించుటపై నిషేధము మరియు వారి పునరావాస చట్టము, 2013 (2013లోని 25వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2010
## (2010లోని 39వది)

(21 సెప్టెంబర్, 2010)

మేధా సంపత్తి, తాత్విక, చారిత్రాత్మక మరియు ఆధ్యాత్మిక అధ్యయనాలను అన్వేషించేందుకు, బీహార్ రాష్ట్రములో అంతర్జాతీయ స్థాయిలో నలందా విశ్వవిద్యాలయమును స్థాపించాలని ఫిలిప్పీన్స్‌లో 2007, జనవరి 15వ తేదీన జరిగిన రెండవ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశములోను మరియు తరువాత థాయిలాండ్‌లో 2009, అక్టోబరు 25వ తేదీన జరిగిన 4వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశములోను తీసుకున్న నిర్ణయాలను అమలు చేయుటకు మరియు అందుకు సంబంధించిన లేదా అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.

ఫిలిప్పీన్స్ గణతంత్ర రాజ్యములోని సెబు నగరంలో 2007, జనవరి 15వ తేదీన జరిగిన రెండవ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశము విద్యారంగంలో తూర్పు ఆసియా ప్రాంతపు ప్రావీణ్యతా కేంద్రాలను ప్రోత్సహించడం ద్వారా ప్రాంతీయ విద్యారంగంలో సహకారాన్ని పటిష్టపరిచేందుకు మరియు ప్రాంతీయ అవగాహనను మరియు ఒకరికొకరు తమతమ వారసత్వ, చారిత్రక విలువల పెంపుదలను మెరుగుపరచుటకు గాను బీహార్ రాష్ట్రములో నెలకొల్పదలచిన నలందా విశ్వవిద్యాలయ పునరుద్ధరణను అంగీకరించి నందుననూ;

థాయిలాండ్‌లోని హువాహిన్‌లో 2009, అక్టోబరు 25వ తేదీన జరిగిన నాల్గవ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం నలందా విశ్వవిద్యాలయ స్థాపనను సమర్థించి ప్రతిపాదిత నలందా విశ్వవిద్యాలయమునకు మరియు తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశములో ప్రస్తుతమున్న ప్రావీణ్యతా కేంద్రాల మధ్య నెట్‌వర్కింగ్‌ను మరియు తోడ్పాటుకు ప్రోత్సహించటం వలన

విద్యార్థులు, స్కాలర్లు, పరిశోధకులు, విద్యావేత్తలు కలిసి మానవ జాతిని ఏకం చేసి ఆధ్యాత్మికతను గుర్తించుచూ అధ్యయన సమాజాన్ని నిర్మించేందుకు ఈ సమావేశాలలో పాల్గొన్న దేశాలకు పిలుకల్గిస్తున్నందుననూ;

బీహార్ రాష్ట్రములో నలందా విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, దానిని జాతీయ ప్రాముఖ్యత గల సంస్థగా ప్రఖ్యానించేందుకు పైన పేర్కొన్న తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాలు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయుట కొరకు నిబంధనలు చేయుట అవశ్యకమని భావించినందుననూ;

భారత గణరాజ్యపు అరవై ఒకటవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2010 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును మరియు ఈ చట్టములోని వేరు వేరు నిబంధనల కొరకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును.

2. నలందా విశ్వవిద్యాలయము అని పిలువబడే సంస్థ యొక్క లక్ష్యములు దానిని జాతీయ ప్రాముఖ్యత గల సంస్థగా చేసేవిగా వున్నందున నలందా విశ్వవిద్యాలయమును జాతీయ ప్రాముఖ్యత గల సంస్థగా ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది. నలందా విశ్వవిద్యాలయమును జాతీయ ప్రాముఖ్యతగల సంస్థగా ప్రఖ్యానించుట.

3. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననేతప్ప,- నిర్వచనములు.

(ఎ) "విద్యావిషయక పరిషత్తు" అనగా విశ్వవిద్యాలయము యొక్క విద్యా విషయక పరిషత్తు అని అర్థము;

(బి) "విద్యావిషయక సిబ్బంది" అనగా పరినియమముల ద్వారా విద్యా విషయక సిబ్బందిగా గుర్తింపు పొందిన అన్ని తరగతుల సిబ్బంది అని అర్థము;

(సి) "కేంద్రము" అనగా భారత దేశములోని లేదా తూర్పు ఆసియా ప్రాంతములోని ఏదేని ప్రాంతములో అట్టి ప్రదేశము లేదా ప్రాంతములోని కేంద్రాల పనిని సమన్వయ పరచి పర్యవేక్షించేందుకు మరియు పరిపాలనా బోర్డు అట్టి కేంద్రానికి ఒసగబడునట్టి కృత్యములను నిర్వర్తించేందుకు విశ్వ విద్యాలయము ఏర్పాటు చేసిన లేదా నిర్వహించిన కేంద్రము అని అర్థము;

(డి) "తూర్పు ఆసియా ప్రాంతము" అనగా తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశ సభ్యదేశాల ప్రాదేశిక ప్రాంతంలతో కూడిన ప్రాంతము అని అర్థము;

(ఇ) "ఉద్యోగి" అనగా విశ్వవిద్యాలయముచే నియమితుడైన ఎవరేని వ్యక్తి అని అర్థము మరియు ఈ పద పరిధిలో విశ్వవిద్యాలయము యొక్క ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది చేరియుందురు;

(ఎఫ్) "శాస్త్ర విభాగము" అనగా విశ్వవిద్యాలయ శాస్త్ర విభాగము అని అర్థము;

(జి) "విత్తీయ అధికారి" అనగా 17వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన విశ్వవిద్యాలయ విత్తీయ అధికారి అని అర్థము;

(హెచ్) "పరిపాలనా బోర్డు" అనగా 7వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన విశ్వవిద్యాలయ పరిపాలనా బోర్డు అని అర్థము;

(ఐ) "హాలు" అనగా విశ్వవిద్యాలయ విద్యార్థుల కొరకు ఏ పేరుతో పిలువబడుతున్నప్పటికి, దానిచే సమకూర్చబడుచున్న, నిర్వహించుచున్న, గుర్తింపు పొందుచున్న నివాసయూనిట్ అని అర్థము;

(జె) "సభ్య దేశములు" అనగా తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశములోని సభ్యదేశములు అని అర్థము;

(కె) "నలందా మెంటార్ గ్రూప్" అనగా విశ్వవిద్యాలయ స్థాపనలో ఇతర విషయములతో పాటుగా అంతర్జాతీయ సహకారము, భాగస్వామ్యము యొక్క రూపకల్పన మరియు నిర్మాణమును పరిశీలించేందుకు భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ 2007, జూన్, 28వ తేదీగల సమాచారము ద్వారా ఏర్పాటు చేయబడిన వ్యక్తుల సమూహము అని అర్థము;

(ఎల్) "అధినియమములు" అనగా విశ్వవిద్యాలయము యొక్క అధినియమములు అని అర్థము;

(ఎమ్) "విహితపరచబడిన" అనగా వినియమముల ద్వారా లేదా అధినియమములు, పరినియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఎన్) "గుర్తింపు పొందిన సంస్థ" అనగా విశ్వవిద్యాలయముచే నిర్వహించబడుతున్న లేదా గుర్తింపు పొందిన లేదా విశ్వవిద్యాలయ సహ సంబంధంతో నిర్వహించబడుచున్న ఉన్నత విద్యా అభ్యాసన సంస్థ అని అర్థము;

(ఒ) "రిజిస్ట్రారు" అనగా 16వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు అని అర్థము;

(పి) "వినియమములు" అనగా విశ్వవిద్యాలయ వినియమములు అని అర్థము;

(క్యూ) "పాఠశాల" అనగా విశ్వవిద్యాలయము యొక్క అధ్యయనాల విద్యా కేంద్రం అని అర్థము;

(ఆర్) "పరినియమములు" అనగా విశ్వవిద్యాలయము యొక్క పరినియమములు అని అర్థము;

(ఎస్) "అధ్యాపకుడు" అనగా విశ్వవిద్యాలయంలో బోధన గరపుటకు లేదా పరిశోధన నిర్వహించుటకు లేదా విశ్వవిద్యాలయపు ఏదేని అధ్యయన కోర్సును కొనసాగించుటకు గాను విద్యార్థులకు మార్గ దర్శకాలను ఇచ్చుట

కొరకు విశ్వవిద్యాలయముచే నియమింపబడిన లేదా గుర్తింపబడిన ఆచార్యుడు, సహ ఆచార్యుడు, సహాయ ఆచార్యుడు మరియు విశ్వవిద్యాలయపు పరిశోధన సిబ్బంది అని అర్థము; మరియు పరినియమముల ద్వారా అధ్యాపకులుగా పదాభిదానము చేయబడినవారు;

(టి) "**విశ్వవిద్యాలయము**" అనగా 4వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన మరియు నిగమితమైన నలందా విశ్వవిద్యాలయము అని అర్థము;

నలందా విశ్వవిద్యాలయ ఏర్పాటు మరియు నిగమితమొనర్పుట.

బీహారు చట్టము 2007లోని 18వది.

4. (1) నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2007 క్రింద ఏర్పాటు చేయబడిన బీహారు రాష్ట్రములోని నలందా విశ్వవిద్యాలయము, ఈ చట్టము క్రింద "నలందా విశ్వవిద్యాలయము" అను పేరుతో ఒక నిగమ నికాయముగా స్థాపించబడవలెను.

(2) మొదటి విజిటరు, మొదటి ఛాన్సలరు, మొదటి వైస్- ఛాన్సలరు, పరిపాలనా బోర్డు మరియు విద్యా విషయక పరిషత్తు యొక్క మొదటి సభ్యులు మరియు ఇక మీదట అధికారులుగా లేదా సభ్యులుగా అగునట్టి వ్యక్తులందరూ, వారు అట్టి పదవి లేక సభ్యత్వములో కొనసాగునంతవరకు విశ్వవిద్యాలయమును నియతము చేయవలెను.

(3) విశ్వవిద్యాలయము శాశ్వత ఉత్తరాధికారమును, సామాన్య మొహరును కలిగి వుండును. సదరు నామముతో అది దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడ వచ్చును.

(4) విశ్వవిద్యాలయ ప్రధాన కార్యస్థానము బీహారు రాష్ట్రములోని నలందా జిల్లాలో వుండవలెను.

(5) భారత దేశములో తాను సబబని భావించునట్టి ఇతర స్థలములలో విశ్వవిద్యాలయ కేంద్రములను స్థాపించవచ్చును లేదా నిర్వహించవచ్చును:

అయితే, పరిపాలనా బోర్డు ఆమోదముతో విశ్వవిద్యాలయము భారత దేశము వెలుపల అధ్యయన కేంద్రాలను స్థాపించవచ్చును.

5. ఈ చట్టము ప్రారంభమైన తేదీన మరియు అప్పటి నుండి,- విశ్వవిద్యాలయ స్థాపన యొక్క ప్రభావము.

(ఎ) ఏదేని కాంట్రాక్టు లేక ఇతర దస్తావేజులోని నలందా విశ్వ విద్యాలయమునకు చెందిన ఏదేని నిర్దేశమును విశ్వవిద్యాలయము యొక్క నిర్దేశముగా భావించబడవలెను;

(బి) నలందా విశ్వవిద్యాలయము యొక్క లేదా దానికి చెందిన చర, స్థిర ఆస్తులన్నియు విశ్వవిద్యాలయమునందు నిహితమై ఉండును;

(సి) నలందా విశ్వవిద్యాలయము యొక్క అన్ని హక్కులు, బాధ్యతలు విశ్వవిద్యాలయమునకు అంతరణ చేయబడవలెను, అవి విశ్వవిద్యాలయము యొక్క హక్కులు మరియు దాయిత్వములుగా ఉండును;

(డి) ఈ చట్టము ప్రారంభమునకు ముందు అవ్యవహిత పూర్వము నలందా విశ్వవిద్యాలయము ద్వారా నియమించబడిన ప్రతి వ్యక్తి పింఛను, సెలవు, ఉదారభృతి (గ్రాట్యుటీ), భవిష్యనిధి మరియు ఇతర విషయములు, ఈ చట్టము శాసనముగా చేయబడక వుండినచో అతను పొంది వుండెడి అదే కాలావధి, ప్రతిఫలము మరియు అవే షరతులు, నిబంధనలు మరియు అవే హక్కులు విశేషాధి కారములతో విశ్వవిద్యాలయములోని పదవిలో లేదా సేవా విధిలో వుండవలెను మరియు పరినియమముల ద్వారా అతని ఉద్యోగము పరిసమాప్తి చేయబడునంత వరకు లేదా పరినియమముల ద్వారా అట్టి కాలావధి, ప్రతి ఫలము మరియు షరతులు, నిబంధనలు తగు రీతిగా మార్పు చేయబడునంత వరకు ఆ విధముగానే కొనసాగవలెను:

అయితే, ఆ విధముగా చేయబడిన మార్పు అట్టి ఉద్యోగికి ఆమోద యోగ్యము కాని యెడల అతనితో కుదుర్చుకున్న కాంట్రాక్టు షరతుల ననుసరించి మరియు ఈ విషయములో అందు ఎటువంటి నిబంధన లేనట్లయితే, శాశ్వత ఉద్యోగుల విషయములో మూడు నెలలకు సమానమైన ప్రతి ఫలమును మరియు ఇతర ఉద్యోగుల విషయములో ఒక నెలకు

సమానమైన ప్రతిఫలాన్ని విశ్వవిద్యాలయము అతనికి చెల్లించుట ద్వారా విశ్వవిద్యాలయముచే అతని ఉద్యోగమును పరి సమాపనము చేయవచ్చును:

అంతేకాక, ఈ చట్టము ప్రారంభమునకు ముందు మరియు 33వ పరిచ్ఛేదము క్రింది కాంట్రాక్టు పనులు పెండింగులో ఉన్నప్పుడు నియమించబడిన ప్రతి ఉద్యోగి ఈ చట్టపు నిబంధనలు మరియు పరినియమములకు అనుగుణమైన కాంట్రాక్టు నిబంధనలననుసరించి నియమించబడినట్లుగా భావించ వలెను:

అంతేగాక, ఇంకనూ ప్రస్తుతము అమలు నందున్న ఏదేని శాసనములో లేదా ఏదేని అధికార పత్రములో లేదా ఇతర దస్తావేజులో నలందా విశ్వవిద్యాలయము యొక్క విజిటరు, ఛాన్సలరు, వైస్-ఛాన్సలరుకు ఏవేని పదముల ప్రరూపములో చేసిన ఏదేని నిర్దేశమును, వరుసగా విశ్వవిద్యాలయ విజిటరు, ఛాన్సలరు లేదా వైస్-ఛాన్సలరుకు చేసిన నిర్దేశముగా భావించవలెను;

బీహారు చట్టం. 2007లోని 18వది.

(ఇ) నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2007 యొక్క నిబంధనల క్రింద నియమించబడిన విజిటరు, విజిటరు యొక్క నామనిర్దేశితునిగా నియమించ బడినట్లు భావించవలెను మరియు ఈ చట్టము క్రింద అట్టి నామనిర్దేశితుడు, ఈ చట్టపు ప్రారంభ తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధికి మొదటి విజిటరుగా కూడా ఉండును;

బీహారు చట్టం. 2007లోని 18వది.

(ఎఫ్) నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2007 యొక్క నిబంధనల క్రింద నియమించబడిన నలందా విశ్వవిద్యాలయ ఛాన్సలరు, ఈ చట్టపు 14వ పరిచ్ఛేదము క్రింద ఛాన్సలరుగా నియమించబడినట్లు భావించబడి, ఈ చట్టపు ప్రారంభ తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి పాటు ఆ పదవిని కలిగి ఉండును;

(జి) నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2007 యొక్క నిబంధనల క్రింద నియమించబడిన నలందా విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలరు ఈ చట్టము క్రింద నియమించబడిన మొదటి వైస్-ఛాన్సలరుగా భావించవలెను మరియు ఈ చట్టపు ప్రారంభ తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధి పాటు పదవిని కలిగి ఉండును; మరియు బీహారు చట్టం. 2007లోని 18వది.

(హెచ్) నలందా విశ్వవిద్యాలయమునకు అనుబంధించ బడిన లేదా దాని యొక్క విశేషాధికారములకు అనుమతించబడిన లేదా సదరు విశ్వవిద్యాలయముచే నిర్వహించబడెడి •అన్ని కళాశాలలు, సంస్థలు, శాస్త్ర విభాగాలు మరియు శాఖలు విశ్వవిద్యాలయమునకు అనుబంధించ బడినట్లు లేదా దాని విశేషాధికారములకు అనుమతించబడినట్లుగానే పరిగణించవలెను.

6. విశ్వవిద్యాలయ అధికారితా పరిధి భారత దేశ మంతటికిని మరియు భారతదేశములోపల లేదా వెలుపల స్థాపించబడిన కేంద్రములకు విస్తరించియుండును. అధికారితా పరిధి.

7. (1) విశ్వవిద్యాలయ పరిపాలనా బోర్డు ఈ క్రింది వ్యక్తులతో కూడి ఉండును వారెవరనగా:- పరిపాలనా బోర్డు.

(ఎ) ఛాన్సలరు;

(బి) వైస్-ఛాన్సలరు;

(సి) మూడు సంవత్సరముల కాలావధి పాటు గరిష్ఠ విత్తీయ సహాయము సమకూర్చు సభ్యదేశముల నుండి సభ్య దేశములచే నామనిర్దేశము చేయబడినట్టి ఐదుగురు సభ్యులు;

(డి) కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేయునట్టి, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని కార్యదర్శి హోదాకు తక్కువ కాని సభ్యుడు ఒకరు;

(ఇ) బీహారు రాజ్య ప్రభుత్వమునకు ప్రాతినిధ్యము వహించునట్టి, ఆ రాజ్య ప్రభుత్వము నామనిర్దేశము చేయు సభ్యులు ఇద్దరు;

(ఎఫ్) కేంద్ర ప్రభుత్వము నామ నిర్దేశము చేయునట్టి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని అదనపు కార్యదర్శి హోదాకు తక్కువ గాని సభ్యుడు ఒకరు;

(జి) కేంద్ర ప్రభుత్వముచే నామ నిర్దేశము చేయబడు ప్రఖ్యాత విద్యా విషయక విద్వాంసులు లేదా విద్యావేత్తలైన వ్యక్తుల నుండి ముగ్గురు సభ్యులు;

(2) ఉప-పరిచ్ఛేదము (1) లోని ఖండములు (సి) నుండి (జి) వరకు గల వాటిలో నిర్దేశించిన పరిపాలనా బోర్డు యొక్క ప్రతి సభ్యుడు మూడు సంవత్సరముల నిశ్చిత కాలావధి పాటు పదవిని కలిగి ఉండును.

(3) ఛాన్సలరు పరిపాలనా బోర్డుకు ఛైర్ పర్సన్‌గా వుండవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (డి) క్రింద నామనిర్దేశము చేయబడిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని కార్యదర్శిగా వున్న సభ్యుడు పరిపాలనా బోర్డుకు సభ్య కార్యదర్శిగా ఉండును.

(5) ఈ చట్టపు నిబంధనలు, పరినియమములు మరియు అధినియమములకు అధ్యధీనమై, పరిపాలనా బోర్డు తన సమా వేశములను నిర్వహించు నిమిత్తము (కోరమ్‌తో సహా) తన స్వంత ప్రక్రియను క్రమబద్ధీకరించు కొనవచ్చును.

పరిపాలనా బోర్డు అధికారములు మరియు కృత్యములు.

8. (1) పరిపాలనా బోర్డు, విశ్వవిద్యాలయము యొక్క అన్ని విధి విధానములు మరియు ఆదేశములకు మరియు దాని యొక్క వ్యవహారముల నిర్వహణ విషయములలో బాధ్యత వహించవలెను.

(2) పరిపాలనా బోర్డు పరినియమముల ద్వారా విహిత పరచబడు నట్టి అధికారములను వినియోగించవలెను:

అయితే, నలందా విశ్వవిద్యాలయ మెంటార్ గ్రూపు, ఒక సంవత్సర కాలావధితో పాటు లేదా 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) లోని ఖండములు (సి) నుండి (జి) లో నిర్దేశించబడిన సభ్యుల నామనిర్దేశము అగునంతవరకు వీటిలో ఏది ముందు అయితే అంతవరకు పరిపాలనా బోర్డు అధికారములను వినియోగించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను.

9. (1) ఈ క్రింద తెలిపినవి విశ్వవిద్యాలయ లక్ష్యములై ఉండవలెను, అవేవనగా:- విశ్వవిద్యాలయ లక్ష్యములు.

(ఎ) పురాతన శాస్త్రీయ పరిధిలో సభ్యదేశముల స్థోమతను పెంపొందించేందుకు పరిశోధన మరియు విద్యను గరిపేందుకు ముఖ్యంగా (అనేక శతాబ్దాలకు పూర్వము నలందాలో అమలు లోనున్న) ఆధ్యాత్మిక భాషా పరమైన, చారిత్రక మరియు ఇతర రంగాలలో ఉన్నత అధ్యయనాలను పెంపొందించి ఆవశ్యకమైన జీవన ప్రమాణాలను వృద్ధి చేయుట;

(బి) తూర్పు ఆసియా భవిష్యత్ నేతలను ఒక చోటికి చేర్చడం ద్వారా ప్రాంతీయ శాంతి దృక్పదాల పెంపుదలకు తోడ్పడుట, వారు వారి యొక్క గత చరిత్ర సంబంధాల ద్వారా ఒకరి కొకరు దృష్టికోణాల అవగాహనను పెంచుకొని ప్రపంచ వ్యాప్తంగా అవగాహనలో భాగం పంచుకొనుట;

(సి) సభ్య దేశాల వారందరికి ఆమోద యోగ్యమైన బోధన, పరిశోధన మరియు విద్యా సంస్థలో బోధించు అన్ని విషయములకు సంబంధించి విద్యా ప్రమాణాలు మరియు గుర్తింపు పొందిన ప్రమాణముల మధ్య సామరస్యము కలిగించుట;

(డి) సభ్య దేశాలలోని పండితులు (స్కాలర్లు) మరియు ఆసక్తి కలిగిన వ్యక్తుల మధ్య నిరుపమాన భాగస్వామ్యాన్ని కలిగించుట;

(ఇ) ప్రపంచపు ఏవేని ఇతర ప్రాంతముల నుండి వచ్చిన ఏవేని ఇతర ఆలోచనలు మరియు ఆచరణలను మినహాయించకుండా సమకాలీన సందర్భములలో బుద్ధుని బోధనలను అర్థం చేసుకొనుట;

(ఎఫ్) ఆసియా దేశాల మధ్య ముఖ్యంగా తూర్పు ఆసియా దేశాల మధ్య మంచి అన్యోన్యత కొరకుగాను పరిశోధన పరిధిని పెంచడానికి వర్తకము, శాస్త్ర విజ్ఞానము, గణితము, ఖగోళ శాస్త్రము, మతము, తత్వ శాస్త్రము మరియు ప్రస్తుతమిశ్రమ సంస్కృతులకు, సంబంధించిన రంగాలలో పటిష్టమైన చారిత్రక ఏకత్వమును కలిగి వుండుట;

(జి) ప్రజాస్వామ్య సంస్థలలో ఆదర్శవంతమైన పౌరులను తయారు చేసేందుకు వీలుగా విద్యార్థులు మరియు స్కాలర్ల మధ్య అవగాహనా స్ఫూర్తిని కలిగించుట;

(హెచ్) అనేక శతాబ్దాల క్రితం నాటి నలందాలోని బోధనల దృష్ట్యా సభ్య దేశాల విద్యా సంబంధమైన పద్ధతులను మెరుగు పరిచేందుకు దోహదము చేయుట;

(ఐ) సభ్య దేశాలకు సంబంధించిన అనేక కళలు, హస్తకళలు లేదా ప్రావీణ్యతలలో విద్యను గరిపి తద్వారా ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చేందుకు శిక్షణను పెంపొందించుట.

(2) విశ్వవిద్యాలయము ప్రతీ సభ్య దేశముల నుండి మరియు ఇతర వనరుల నుండి సహాయమును పొందుతూ లాభాపేక్షలేని పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్య సంస్థగా వుండవలెను. అయితే, అది స్వతంత్ర ప్రతి పత్తి కలిగి వుండి పరిపాలనా బోర్డుకు జవాబు దారీగా వుండవలెను.

10. విశ్వవిద్యాలయము ఈ క్రింది అధికారములను కలిగి ఉండును, అనేవనగా,- విశ్వవిద్యాలయ అధికారములు.

(i) లక్ష్యాలలో పొందు పరిచినట్టి విద్యా విధానం అవిభాజ్యతత్వ సంబంధమైన మరియు సంఘటితమైన విద్య, శిక్షణ మరియు పరిశోధనలను సమకూర్చేందుకు, అభివృద్ధిచేయుటకు మరియు ప్రోత్సహించేందుకు గాను నిబంధన చేయుట, మరియు భారతదేశము లోపల, ఆసియా దేశములు మరియు ఇతర దేశములలోని ఇతర నిపుణులు, పండితులు మరియు ఆసక్తి కలిగిన వ్యక్తుల సన్నిహిత సహకారముతో అట్టి విద్యాన్వేషణ కొరకు వీలైన సాధనమగు పరిసరాలను సృష్టించుట;

(ii) విశ్వవిద్యాలయ లక్ష్యాల సాధన దిశగా అంతర్జాతీయ భాగస్వాముల మరియు మిత్రదేశాల సహా వ్యవస్థను ఏర్పాటు చేయుట;

(iii) సంప్రదింపు సంస్థల సేవల సహాయంతో వనరులను సృష్టించి వాటిని నిర్వహించుట ద్వారా విద్యా విషయక కార్యక్రమాలను, జాతీయ మరియు అంతర్జాతీయ సహకారములను మరియు మేధా సంపత్తి హక్కులను కొనసాగించుట;

(iv) విశ్వవిద్యాలయము ఆయా సమయము అందు నిర్ధారించునట్టి అధ్యయన విభాగాలలో బోధన కొరకు ఏర్పాటు చేయుట మరియు పరిశోధన కొరకు విజ్ఞాన వ్యాప్తికి మరియు పురోగమనమునకు నిబంధనలు చేయుట;

(v) లక్ష్యములను ముందుకు తీసుకొని వెళ్ళేందుకు అవసరమైనట్టి పరిశోధన మరియు బోధనల నిమిత్తము ప్రత్యేక కేంద్రములు, ప్రత్యేకత కలిగిన ప్రయోగశాలలు మరియు అట్టి ఇతర యూనిట్లను ఏర్పాటు చేయుట;

(vi) డిగ్రీలు, డిప్లొమాలు, ధృవీకరణ పత్రములు లేదా ఏదేని ఇతర ప్రయోజనముల కొరకు అధ్యయన కోర్సుల ప్రణాళికను విహితపరచుట;

(vii) పరినియమములు మరియు అధినియమముల ద్వారా నిబంధించబడిన రీతిలో అధ్యయన కోర్సులను నేర్చు కొనిన మరియు పరిశోధనలను నిర్వహించిన వారికి డిగ్రీలు మరియు ఇతర విద్యా విషయక గౌరవములు ప్రదానము చేయుటకు, పరీక్షలను నిర్వహించి డిప్లొమాలు లేదా ధృవీకరణ పత్రములను మంజూరు చేయుట;

(viii) పరినియమముల ద్వారా విహితపరచబడు రీతిలో గౌరవ పూర్వకమైన డిగ్రీలు లేదా విద్యా విషయక గౌరవములను ప్రదానము చేయుట;

(ix) విశ్వవిద్యాలయమునకు అవశ్యకమైన ఆచార్య పదవులు (ప్రొఫెసరు షిప్పులు), రీడరు పదవులు, లెక్చరరు పదవులు మరియు ఇతర బోధన మరియు విద్యా విషయక పదవులను కల్పించి, అట్టి ఆచార్య పదవులు రీడరు పదవులు, లెక్చరరు పదవులు మరియు ఇతర బోధన మరియు విద్యా విషయక పదవులకు వ్యక్తులను నియమించుట;

(x) విశ్వవిద్యాలయ లక్ష్యములను పెంపొందించేందుకు దోహద పడగల సందర్శనాచార్యులు (విజిటింగ్ ప్రొఫెసర్లు), గౌరవ ఆచార్యులు, సంప్రదింపు నిపుణులు, స్కాలర్లు మరియు అట్టి ఇతర వ్యక్తులను నియమించుట;

(xi) కొంత మంది వ్యక్తులను ఆచార్యులుగా, సహ ఆచార్యులుగా లేదా సహాయ ఆచార్యులుగా లేదా మిగతా వారిని అధ్యాపకులుగా గుర్తించుట;

(xii) విశ్వవిద్యాలయము ఆయా సమయములందు అవసరమని భావించునట్టి పరిపాలనా పరమైన మరియు ఇతర పదవులను సృష్టించి వాటి యందు నియామకములు చేయుట;

(xiii) అన్ని శ్రేణులలోని ఉద్యోగుల ప్రవర్తనా నియమావళితో పాటు సేవా షరతులను నిబంధించుట;

(xiv) భారత దేశములోను లేదా దాని వెలుపల ఆయా సమయము-లందు నిర్ధారించునట్టి కేంద్రములను స్థాపించి వాటిని నిర్వహించుట;

(xv) విశ్వవిద్యాలయ అధికారితా పరిధిలో గల ప్రత్యేక హక్కులు గల సంస్థలకు విశ్వవిద్యాలయ సంస్థలుగా అవకాశం కల్పించుట మరియు పరినియమముల ద్వారా విహితపరచబడునట్టి షరతుల ననుసరించి ఏదేని ప్రత్యేక హక్కులన్నింటిని లేదా కొన్నింటిని ఉపసంహరించుట;

(xvi) ఏదేని ఇతర విశ్వవిద్యాలయము లేదా ప్రాధికార సంస్థ లేదా ఉన్నత అధ్యయన సంస్థతో లేదా విశ్వవిద్యాలయ లక్ష్యముల మాదిరి లక్ష్యములు, ప్రయోజనములను పెంపొందించే ఉద్దేశము కలిగిన పబ్లికు లేదా ప్రైవేటు నికాయముతో విహితపరచబడినట్టి రీతిలో మరియు నిర్ధారించబడునట్టి ప్రయోజనముల కొరకు లేదా విశ్వవిద్యాలయముతో ఒప్పందము చేసుకున్న విధంగా సహకరించుట లేదా తోడ్పడుట లేదా సహసంబంధము కలిగి యుండుట;

(xvii) విశ్వవిద్యాలయములో మరియు దానిచే నిర్వహించబడిన లేదా దాని విశేషాధికారములకు అనుమతించబడిన సంస్థలో పరీక్షలు, మూల్యాంకనము లేదా ఏదేని ఇతర పరీక్షా పద్ధతితో పాటు ప్రవేశాలకు ప్రమాణమును నిర్ధారించుట;

(xviii) విహితపరచబడునట్టి రుసుములు మరియు ఇతర ఛార్జీలను అభ్యర్థించుట మరియు స్వీకరించుట;

(xix) హాలులను (సమావేశ మందిరాలను) స్థాపించుట మరియు విశ్వ విద్యాలయముచే నిర్వహించబడని హాలులను (సమావేశ మందిరాలను) మరియు విద్యార్థుల కొరకైన ఇతర వసతిని గుర్తించుట, వాటికి మార్గదర్శకం చూపుట, పర్యవేక్షించుట మరియు నియంత్రించుటకు మరియు ఏదేని అట్టి గుర్తింపును ఉపసంహరించుకొనుట;

(xx) విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఇతర ఉద్యోగుల ఆరోగ్యము, మరియు సాధారణ సంక్షేమాన్ని పెంపొందించేందుకు ఏర్పాట్లు చేయుట;

(xxi) విశ్వవిద్యాలయము యొక్క విద్యార్థులు మరియు ఉద్యోగులలో క్రమశిక్షణను క్రమబద్ధము చేయుట అమలు పరుచుట మరియు ఈ విషయములో అది అవసరమని భావించునట్టి క్రమశిక్షణా చర్యలను చేపట్టుట;

(xxii) ఫెలోషిప్పులు, ఉపకార వేతనములు మరియు బహుమతులను రూపొందించి వాటిని ప్రదానము చేయుట;

(xxiii) అధినియమముల ననుసరించి ఉపకారములు, విరాళములు, బహుమతులు స్వీకరించుటకు మరియు విశ్వవిద్యాలయ ప్రయోజనముల కొరకు లేదా వాటి లక్ష్యముల నిమిత్తము ట్రస్టు మరియు ధర్మాదాయ ఆస్తులతో సహా చర లేదా స్థిర రూపములో ఉన్న ఏదేని ఆస్తిని పొందుటకు కలిగి వుండుటకు, నిర్వహించుటకు మరియు పరిష్కరించుట మరియు ఆ నిధులను తాను సబబని భావించునట్టి రీతిలో పెట్టుబడులు పెట్టుట;

(xxiv) పరిపాలనా బోర్డు ఆమోదముతో అప్పు తీసుకొనుట;

(xxv) ఏదేని ప్రయోజనము నిమిత్తము అయా సమయములందు విహిత పరచబడునట్టి షరతులు మరియు నిబంధనలపై ఏదేని సంస్థను లేదా దాని సభ్యులు లేదా విద్యార్థులను పూర్తిగా గాని లేదా అందులో భాగముగాగాని గుర్తించుట మరియు అట్టి గుర్తింపును ఉప సంహరించుట;

(xxvi) పరిశోధన మరియు సలహా సర్వీసుల కొరకు నిబంధన చేయుట ఇందు నిమిత్తము ఇతర సంస్థలు లేదా నికాయములతో అవి అవసరమని భావించునట్టి ఏర్పాట్లు చేసుకొనుట;

(xxvii) ముద్రణ, పునరుత్పాదన, ప్రచురణ లేదా పరిశోధన మరియు విశ్వవిద్యాలయమునకు అవసరమైన ఇతర పనికి ఏర్పాట్లు గావించుట;

(xxviii) విశ్వవిద్యాలయమునకు ఒసగబడినట్టి ఇతర అధికారములను వినియోగించుట మరియు దాని యొక్క అన్ని లేక ఏవేని లక్ష్యములను పెంపొందించుటకు గాను అవసరమైన, అనుషంగికమైన లేదా కారణమైనట్టి అన్ని ఇతర చర్యలను చేపట్టుట.

11. లింగ భేదము, కుల, తెగ, అంగవైకల్యము, స్వజాతీయత లేదా సామాజిక ఆర్థిక నేపధ్యముతో నిమిత్తము లేకుండా వ్యక్తులందరికి విశ్వవిద్యాలయములో ప్రవేశము ఉండవలెను. విశ్వవిద్యాలయములో వ్యక్తులందరికి ప్రవేశము.

12. (1) భారత రాష్ట్రపతి విశ్వవిద్యాలయము యొక్క విజిటర్‌గా ఉండును: విజిటర్.

అయితే, రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా ఎవరేని వ్యక్తిని విజిటర్‌గా నామ నిర్దేశము చేయవచ్చును. ఆ విధముగా నామనిర్దేశితుడైన వ్యక్తి ఉత్తర్వులో నిర్దిష్టపరచబడిన విధంగా ఐదు సంవత్సరములకు మించని కాలావధి పాటు ఆ పదవి యందుండవలెను మరియు అతను విజిటర్ అధికారములను వినియోగించ వలెను మరియు కర్తవ్యములను నిర్వహించవలెను.

(2) విశ్వవిద్యాలయము యొక్క పనితీరును మరియు ప్రగతిని సమీక్షించి దానిపై నివేదిక సమర్పించుటకు ఒకరు లేక అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులను ఆయా సమయములందు విజిటర్ నియమించవచ్చును మరియు అట్టి నివేదిక అందిన మీదట వైస్-ఛాన్సలరు ద్వారా దానిపై పరిపాలనా బోర్డు అభిప్రాయములను పొందిన మీదట నివేదికలోని ఏవేని విషయాలపై తాను అవసరమని భావించునట్టి చర్యను చేపట్టి, అట్టి ఆదేశములను జారీ చేయవచ్చును. విశ్వవిద్యాలయము అట్టి ఆదేశములను పాటించ వలసి వుండును.

(3) విజిటర్ తాను ఆదేశించునట్టి వ్యక్తి లేదా వ్యక్తుల ద్వారా విశ్వవిద్యాలయమును, దాని యొక్క భవనములు, గ్రంథాలయములు, ప్రయోగశాలలు, సాధనసామాగ్రి మరియు విశ్వవిద్యాలయముచే నిర్వహించ

బడు లేదా దాని విశేషాధికారములకు అనుమతించబడిన ఏదేని సంస్థను లేదా కేంద్రమును మరియు విశ్వవిద్యాలయముచే పరీక్షలు, బోధన మరియు నిర్వహించబడిన లేదా చేసిన ఇతర పనిని, తనిఖీని చేయించుటకు మరియు విశ్వవిద్యాలయమునకు సంబంధించి ఏదేని విషయములో విచారణ జరిపించుటకు అధికారము కలిగి వుండును.

(4) విజిటర్, తనిఖీ లేదా దర్యాప్తు జరిపించవలసి ఉన్నదనే తన ఉద్దేశ్యమును ప్రతి సందర్భములోను విశ్వవిద్యాలయమునకు నోటీసు ద్వారా తెలుప వలసి వుండును. విశ్వవిద్యాలయము ముప్పది దినముల లోపల లేదా విజిటర్ నిర్ణయించునట్టి ఇతర కాలావధి లోపల ఒక ప్రతినిధిని నియమించుటకు హక్కు కలిగి వుండును. అతను అట్టి తనిఖీ లేదా దర్యాప్తుకు హాజరై అందులో ఆకర్ణించుటకు హక్కును కలిగి వుండును.

(5) విజిటర్ తనిఖీ మరియు విచారణ ఫలితమును గురించి వైస్-ఛాన్సలరును అడిగి తెలుసు కొనవచ్చును. దానిపై తీసుకొనదగు చర్య విషయములో వైస్-ఛాన్సలరు, విజిటర్ అభిప్రాయము మరియు సలహాలను పరిపాలనా బోర్డుకు తెలియ చేయవలెను.

(6) పరిపాలనా బోర్డు, అట్టి తనిఖీ లేదా విచారణ యొక్క ఫలితముపై తీసుకొనిన లేదా తీసుకొనుటకు ప్రతిపాదించినట్టి ఏదేని చర్యను వైస్-ఛాన్సలర్ ద్వారా విజిటర్‌కి తెలియజేయవలెను.

(7) పరిపాలనా బోర్డు సబబయిన సమయము లోపల విజిటర్ సంతృప్తి మేరకు చర్యను తీసుకొనని యెడల, అతడు, పరిపాలనా బోర్డు సమర్పించిన ఏదేని వివరణ లేదా చేసిన అభ్యర్థనను పరిశీలించిన మీదట తాను సబబని భావించునట్టి ఆదేశములను జారీ చేయవచ్చును మరియు అట్టి ఆదేశములను పరిపాలనా బోర్డు పాటించవలసి వుండును.

(8) ఈ పరిచ్ఛేదపు పూర్వగామి నిబంధనలకు భంగము వాటిల్లకుండా, విజిటర్ వ్రాతపూర్వకమైన ఉత్తర్వు ద్వారా ఈ చట్టము, పరినియమములు, అధినియమములు లేదా వినియమములతో రూఢీపరచని విశ్వవిద్యాలయపు ఏదేని ప్రొసీడింగును రద్దు పరచవచ్చును.

(9) విజిటర్, పరినియమముల ద్వారా విహితపరచబడునట్టి ఇతర అధికారములను కలిగి ఉండును.

13. ఈ క్రింది వారు విశ్వవిద్యాలయ అధికారులుగా ఉండెదరు, వారెవరనగా:- విశ్వవిద్యాలయ అధికారులు.

(1) ఛాన్సలరు;

(2) వైస్-ఛాన్సలరు;

(3) రిజిస్ట్రారు;

(4) విత్తీయ అధికారి మరియు;

(5) విశ్వవిద్యాలయ అధికారులుగా పరినియమముల ద్వారా ప్రఖ్యానించబడు నట్టి ఇతర అధికారులు.

14. (1) ఛాన్సలరు పరినియముల ద్వారా విహితపరచబడునట్టి కాలావధికి మరియు అట్టి రీతిలో విజిటరుచే నియమించబడవలెను. ఛాన్సలరు.

(2) ఛాన్సలరు, తన పదవి రీత్యా విశ్వవిద్యాలయ అధిపతిగా వుండవలెను. డిగ్రీలు ప్రదానము చేయుటకు జరపబడే విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాలకు, పరిపాలనా బోర్డు సమావేశములకు అధ్యక్షత వహించ వలెను.

15. (1) వైస్-ఛాన్సలరు, పరినియమముల ద్వారా విహితపరచబడు నట్టి రీతిలో, అట్టి కాలావధికి మరియు అట్టి ఉపలబ్ధులపై మరియు అట్టి సేవా షరతులపై విజిటర్‌చే నియమించబడవలెను; వైస్-ఛాన్సలరు.

(2) వైస్-ఛాన్సలరు, విశ్వవిద్యాలయ ప్రధాన విద్యా విషయక మరియు కార్యపాలక అధికారిగా వుండవలెను. విశ్వవిద్యాలయ వ్యవహారములపై పర్యవేక్షణ మరియు నియంత్రణాధికారము కలిగి వుండును మరియు విశ్వవిద్యాలయ ప్రాధికారులందరి నిర్ణయములను అమలు పరచవలెను;

(3) వైస్-ఛాన్సలరు, ఏదేని విషయములో వెంటనే చర్య తీసుకొన వలసిన అవసరమున్నదని అభిప్రాయపడిన యెడల, ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద విశ్వవిద్యాలయము యొక్క ఎవరేని ప్రాధికారికి ఒసగబడిన ఏదేని అధికారమును వినియోగించవచ్చును మరియు అట్టి విషయములో తాను తీసుకొనిన చర్యను అట్టి ప్రాధికారికి నివేదించవలెను:

అయితే, సంబంధిత ప్రాధికారి అట్టి చర్య తీసుకొని ఉండ కూడదని అభిప్రాయపడినట్లయితే, ఆ విషయమును విజిటర్‌కి నిర్దేశించవచ్చును మరియు దానిపై విజిటర్ నిర్ణయము అంతిమమైనదై ఉండును:

అంతేగాక, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద వైస్-ఛాన్సలరు తీసుకున్న ఏదేని చర్య వలన వ్యధితుడైన విశ్వవిద్యాలయ సర్వీసులోని ఎవరేని వ్యక్తి, అట్టి చర్యను గురించి తనకు తెలియ చేయబడిన తేదీ నుండి తొంబది దినముల లోపల అట్టి చర్యపై పరిపాలనా బోర్డుకు నివేదించుకొనుటకు హక్కు కలిగి ఉండును. దానిపై పరిపాలనా బోర్డు, వైస్-ఛాన్సలరు తీసుకున్న చర్యను ఖాయపరచవచ్చును, మార్పు చేయవచ్చును లేదా విసర్జనము చేయ వచ్చును.

(4) వైస్-ఛాన్సలరు, ఎవరేని ప్రాధికారి యొక్క నిర్ణయము, ఈ చట్టపు నిబంధనలు పరినియమములు లేదా అధినియమముల ద్వారా అతనికి ఒసగబడిన అధికారములకు మించి వున్నదని లేదా తీసికొనబడిన ఏదేని నిర్ణయము విశ్వవిద్యాలయము యొక్క హితమునకు అనుగుణముగా లేదని అభిప్రాయ పడిన యెడల, అట్టి నిర్ణయము తీసుకొనిన అరువది దినముల లోపల అతని నిర్ణయమును పునరీక్షించవలసినదిగా సంబంధిత ప్రాధికారిని

అడగవచ్చును. సంబంధిత ప్రాధికారి తన నిర్ణయమును పూర్తిగా గాని లేదా అందలి భాగమును గాని పునరీక్షించుటకు తిరస్కరించిన యెడల లేదా సదరు అరువది దినముల కాలావధి లోపల అట్టి నిర్ణయము తీసుకొనని యెడల ఆ విషయమును విజిటరుకు నిర్దేశించవలెను. ఈ విషయములో విజిటర్ నిర్ణయము అంతిమమైనదై ఉండును:

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ప్రాధికారి లేదా సందర్భానుసారముగా విజిటర్ యొక్క అట్టి నిర్ణయపు పునరీక్షణ కాలావధి లోపల సంబంధిత ప్రాధికారి యొక్క నిర్ణయమును తాత్కాలికముగా నిలిపి ఉంచవలెను.

(5) వైస్-ఛాన్సలరు పరినియమములు లేక అధినియమముల ద్వారా విహితపరచబడునట్టి రీతిలో ఇతర అధికారములను వినియోగించవలెను మరియు అట్టి ఇతర కర్తవ్యములను నిర్వర్తించవలెను.

16. (1) రిజిస్ట్రారు పరినియమముల ద్వారా విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి నిబంధనలు మరియు సేవాషరతులపై నియమించబడవలెను. రిజిస్ట్రారు.

(2) రిజిస్ట్రారు విశ్వవిద్యాలయము తరఫున కరారులలో చేరుటకు, సంతకము చేయుటకు మరియు రికార్డులను అధి ప్రమాణీకరించుటకు అధికారము కలిగి ఉండును.

(3) రిజిస్ట్రారు, పరినియమముల ద్వారా విహితపరచబడునట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి కర్తవ్యములను నిర్వర్తించ వలెను.

17. విత్తీయ అధికారి, పరినియమముల ద్వారా విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి నిబంధనలు మరియు సేవా షరతులపై నియమించబడవలెను మరియు అట్టి అధికారములను వినియోగించ వలెను, అట్టి కర్తవ్యములను నిర్వర్తించవలెను. విత్తీయ అధికారి.

పరీక్షల నియంత్రణాధికారి.

18. పరీక్షల నియంత్రణాధికారి పరినియమముల ద్వారా విహితపరచబడు నట్టి రీతిలో మరియు అట్టి నిబంధనలు మరియు సేవా షరతులపై నియమించబడవలెను మరియు అట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి కర్తవ్యములను నిర్వర్తించవలెను.

గ్రంథాలయాధికారి

19. గ్రంథాలయాధికారి పరినియమముల ద్వారా విహితపరచబడునట్టి రీతిలో మరియు అట్టి నిబంధనలు మరియు సేవా షరతులపై నియమించబడ వలెను మరియు అట్టి అధికారములను వినియోగించవలెను, అట్టి కర్తవ్యములను నిర్వర్తించవలెను.

ఇతర అధికారులు.

20. విశ్వవిద్యాలయము యొక్క ఇతర అధికారుల నియామకపు రీతి వారి యొక్క ఉపలబ్ధులు, అధికారములు మరియు కర్తవ్యములు పరినియమముల ద్వారా విహితపరచ బడునట్లుండవలెను.

విద్యా విషయక సిబ్బంది యొక్క విశేషాధికారములు మరియు మినహాయింపులు.

21. విద్యా విషయక సిబ్బంది సభ్యులు మరియు వర్తించిన యెడల వారిపై ఆధారపడిన లేదా వారి కుటుంబ సభ్యులు, కేంద్ర ప్రభుత్వము ఐక్యరాజ్యముల (విశేషాధికారములు మరియు మినహాయింపులు) చట్టము, 1947 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద ప్రకటించు కరారు ననుసరించి విశ్వవిద్యాలయముతో కరారును కుదుర్చు కొనిన మీదట అట్టి విశేషాధికారములు మరియు మినహాయింపులను అనుభవించవచ్చును.

విశ్వవిద్యాలయము యొక్క ప్రాధికార సంస్థలు.

22. ఈ క్రిందివి విశ్వవిద్యాలయము యొక్క ప్రాధికార సంస్థలుగా ఉండును, అవేవనగా:-

(1) పరిపాలనా బోర్డు;

(2) విద్యావిషయక పరిషత్తు;

(3) అధ్యయనముల విద్యా కేంద్రాల బోర్డులు;

(4) విత్తీయ కమిటీ; మరియు

(5) పరినియమముల ద్వారా విశ్వవిద్యాలయ ప్రాధికార సంస్థలుగా ప్రఖ్యానించబడునట్టి ఇతర ప్రాధికార సంస్థలు.

23. (1) విద్యావిషయక పరిషత్తు, విశ్వవిద్యాలయము యొక్క ప్రధాన విద్యా విషయక నికాయముగా ఉండవలెను. ఈ చట్టపు నిబంధనలు, పరినియమములు మరియు అధినియమములకు అధ్యధీనమై, విశ్వవిద్యాలయములో అధ్యయనము, విద్య, బోధన, మూల్యంకనము మరియు పరీక్ష యొక్క ప్రమాణములను నిర్వహించుటకు బాధ్యత వహిస్తూ నియంత్రణ మరియు సాధారణ క్రమబద్ధతను కలిగి ఉండవలెను మరియు పరినియమముల ద్వారా దానిపై విధించబడు లేదా దానికి ఒసగబడునట్టి ఇతర అధికారములను వినియోగించవలెను మరియు ఇతర కృత్యములను నిర్వర్తించవలెను; విద్యావిషయక పరిషత్తు.

(2) విద్యావిషయక పరిషత్తు ఏర్పాటు మరియు దాని సభ్యుల పదవీ కాలము పరినియమముల ద్వారా విహితపరచబడునట్టివిగా ఉండవలెను.

24. (1) విశ్వవిద్యాలయముచే ఆయా సమయములందు నిర్ధారించ బడునన్ని అధ్యయనాల విద్యా కేంద్రాలు ఉండవలెను. అధ్యయనాల విద్యా కేంద్రం.

(2) ఉప-పరిచ్ఛేదము (1) లోని పూర్వగామి నిబంధనల యొక్క సాధారణతకు భంగము కలుగకుండా, విశ్వవిద్యాలయము ఈ క్రింద తెలిపిన కళాశాలలను కలిగియుండును, అవేవనగా:-

(i) బౌద్ధుల అధ్యయనాలు, తత్త్వ శాస్త్రము మరియు తులనాత్మక ధర్మములు;

(ii) చారిత్రాత్మక అధ్యయనాలు;

(iii) అంతర్జాతీయ సంబంధాలు మరియు శాంతి అధ్యయనాలు;

(iv) పౌర విధానము మరియు అధ్యయనాల అభివృద్ధికి సంబంధించిన వ్యాపార నిర్వహణ;

(v) భాషలు మరియు సాహిత్యం;

(vi) జీవావరణ మరియు పర్యావరణ అధ్యయనాలు;

(vii) పరినియమముల ద్వారా విహిత పరచబడినట్టి ఏదేని ఇతర కళాశాల.

(3) ప్రతి అధ్యయనాల విద్యా కేంద్రం, పరినియమముల ద్వారా విహితపరచబడినట్టి సభ్యులతో కూడియున్నట్టి బోర్డును కలిగి ఉండవలెను.

(4) అధ్యయనాల విద్యా కేంద్రాల బోర్డు యొక్క అధికారములు, కృత్యములు పరినియమముల ద్వారా విహిత పరచబడునట్లుండవలెను.

విత్తీయ కమిటీ.

25. విత్తీయ కమిటీ ఏర్పాటు, అధికారములు మరియు దాని కృత్యములు, పరినియమముల ద్వారా విహితపరచబడునట్లుండవలెను.

ఇతర ప్రాధికార సంస్థలు.

26. విశ్వవిద్యాలయ ప్రాధికారములుగా పరినియమముల ద్వారా ప్రఖ్యానించ బడునట్టి ఇతర ప్రాధికార సంస్థల ఏర్పాటు, అధికారములు మరియు కృత్యములు, పరినియమముల ద్వారా విహిత పరచబడునట్లుండ వలెను.

పరినియమములు.

27. ఈ చట్టము యొక్క నిబంధనలకు అధ్యధీనమై ఈ క్రింది అన్ని లేక ఏవేని కొన్ని విషయముల కొరకు పరినియమములను నిబంధించవచ్చును, అనేవనగా:-

(ఎ) ఛాన్సలరు నియామకపు రీతి;

(బి) వైస్-ఛాన్సలరు నియామకపు రీతి, అతని నియామకపు కాలావధి, జీత భత్యములు ఇతర సేవా షరతులు ఆయన వినియోగించదగు అధికారములు మరియు నిర్వర్తించదగు కృత్యములు;

(సి) రిజిస్ట్రారు, విత్తీయ అధికారి, పరీక్షల నియంత్రణాధికారి, ఇతర అధికారుల నియామకపు రీతి మరియు వారి నిబంధనలు ఇతర సేవా

షరతులు మరియు వారు వినియోగించదగు అధికారములు, నిర్వర్తించదగు కృత్యములు;

(డి) విశ్వవిద్యాలయ ఇతర ప్రాధికారులు, అట్టి ప్రాధికార సభ్యుల పదవీ నిబంధనలు మరియు అట్టి ప్రాధికారులు వినియోగించదగు అధికారములు మరియు నిర్వర్తించదగు కృత్యములు;

(ఇ) విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల మరియు ఇతర ఉద్యోగుల నియామకము, వారి జీత భత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు:

అయితే, ఉపాధ్యాయుల మరియు ఉద్యోగుల నిబంధనలు మరియు షరతులు వారికి అనుకులంగా మార్చరాదు;

(ఎఫ్) విశ్వవిద్యాలయ ఉద్యోగుల ప్రయోజనము కొరకు పింఛను లేదా ప్రావిడెంట్ నిధి మరియు ఇన్సూరెన్సు పథకము యొక్క ఏర్పాటు;

(జి) విశ్వవిద్యాలయ ఉద్యోగుల యొక్క సేవల సీనియారిటీకైన సూత్రములు;

(హెచ్) మధ్య వర్తిత్వపు ట్రిబ్యునలు పని విధానమును క్రమబద్ధము చేయు ప్రక్రియ;

(ఐ) విశ్వవిద్యాలయ ఉద్యోగుల లేదా విద్యార్థుల మరియు విశ్వ-విద్యాలయముల మధ్య వివాదములను పరిష్కరించు ప్రక్రియ;

(జె) విశ్వవిద్యాలయములో ప్రమాణములను సమన్వయపరిచి నిర్ధారించుట;

(కె) అధ్యయనాల విద్యా కేంద్రాలు, బోర్డు సభ్యుల మరియు అట్టి బోర్డు యొక్క అధికారములు, కృత్యములు;

(ఎల్) ఈ చట్టముచే, మరియు పరినియమముల ద్వారా నిబంధించబడవలసిన లేదా నిబంధించబడు అన్ని ఇతర విషయములు.

పరినియమములను చేయు పద్ధతి.

28. (1) విశ్వవిద్యాలయము నిర్వహణ కొరకు గాను ఈ చట్టము ప్రారంభమైన ఆరు (6) నెలల కాలావధి లోపల విజిటర్ పూర్వ మోదముతో పరిపాలనా బోర్డు మొదటి పరినియమములు చేయబడ వలెను.

(2) పరిపాలనా బోర్డు ఆయా సమయములందు క్రొత్త లేదా అదనపు పరినియమములను చేయవచ్చును లేదా ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన పరినియమములను సవరించవచ్చును లేదా రద్దు చేయ వచ్చును:

అయితే, ప్రతిపాదిత మార్పుల విషయములో ప్రాధికారమునకు తన అభిప్రాయమును వ్రాతమూలకముగా విన్నవించు కొనుటకు యుక్తమైన అవకాశమునిచ్చి మరియు ఆ విధముగా తెలియ చేసిన ఏదేని అభిప్రాయమును పరిపాలనా బోర్డు పరిశీలించిననే తప్ప, విశ్వవిద్యాలయము యొక్క ఏదేని ప్రాధికారి వర్గము యొక్క హోదా, అధికారములు లేదా ఏర్పాటును ప్రభావితము చేయు ఎట్టి పరినియమమును చేయరాదు, సవరించరాదు లేదా రద్దు పరచరాదు.

(3) ప్రతి యొక క్రొత్త పరినియమము లేదా పరినియమములకు చేసిన చేర్పు లేదా దాని యొక్క ఏదేని సవరణ లేదా రద్దుకు విజిటరు అంగీకారము అవసరమై ఉండును. ఆయన దానికి ఆమోదమును ఇవ్వవచ్చును లేదా నిలిపి ఉంచవచ్చును లేదా ఏదేని సూచనల మేరకు పునః పరిశీలన కొరకు పరిపాలనా బోర్డుకు త్రిప్పి పంప వచ్చును.

(4) విజిటరు సమ్మతిని పొందిననే తప్ప, క్రొత్త పరినియమము లేదా అమలులో ఉన్న పరినియమపు సవరణ లేదా రద్దు శాసన మాన్యతను కలిగి ఉండదు.

(5) పూర్వగామి ఉప-పరిచ్ఛేదములలో ఏమున్నప్పటికిని, తనచే నిర్దిష్టపరచబడిన ఏదేని విషయమునకు సంబంధించి పరినియమములలో

నిబంధనలు చేయవలెనని విజిటరు విశ్వవిద్యాలయమును ఆదేశించవచ్చును మరియు ఆ ఆదేశములు అందిన అరువది దినముల లోపల పరిపాలనా బోర్డు వాటిని అమలు పరచలేక పోయిన యెడల, పరిపాలనా బోర్డు అట్టి పరినియమములు చేయుట లేదా తగిన విధముగా సవరించుట, అట్టి ఆదేశములను పాటించుటలోని ఏవేని అశక్తతలను తెలియపరచబడిన యెడల, ఆ కారణములను పరిశీలించిన తరువాత విజిటరు పరినియమములను తగు విధంగా మార్చ వచ్చును లేదా సవరించవచ్చును.

29. (1) ఈ చట్టము మరియు పరినియమముల నిబంధనలకు అధ్యధీనమై, ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు అధినియమములను చేయవచ్చును, అవేవనగా:- అధి నియమములు.

(ఎ) విద్యార్థుల ప్రవేశము, అధ్యయన కోర్సులు మరియు వాటికి ఫీజులు, డిగ్రీలు, డిప్లొమాలు, ధృవీకరణ పత్రములు మరియు ఇతర కోర్సులకు సంబంధించిన అర్హతలు, ఫెలోషిప్పులు, అవార్డులు మరియు అటువంటి వాటి మంజూరీ కొరకైన షరతులు;

(బి) పరీక్షల నిర్వహణతో సహా, పరీక్షా నిర్వాహకుల నియామకపు రీతి నిబంధనలు మరియు షరతులు.

(సి) అధినియమముల ద్వారా ఈ చట్టము లేదా పరినియమములచే నిబంధించబడు లేదా నిబంధించుటకైన ఏదేని ఇతర విషయము.

(2) మొదటి అధినియమములు పరిపాలనా బోర్డు యొక్క పూర్వామోదముతో వైస్-ఛాన్సలరుచే చేయబడవలెను మరియు పాలకమండలి ఏ సమయములోనైననూ పరినియమముల ద్వారా విహితపరచబడునట్టి రీతిలో అట్టి అధినియమములను సవరించవచ్చును, చేర్చవచ్చును లేదా రద్దు చేయవచ్చును.

వినియమములు. 30. విశ్వవిద్యాలయము యొక్క ప్రాధికారులు, వారి స్వంత కార్యకలాపములు మరియు పరినియమములచే విహితపరచబడునట్టి రీతిలో ఈ చట్టము, పరినియమములు లేదా అధినియమములచే నిబంధించబడని మరియు వారిచే నియమింపబడిన కమిటీలు ఏవేని ఉన్నచో వాటిని నిర్వహించుట కొరకు ఈ చట్టము, పరినియమములు మరియు అధినియమములకు సంగతమైనట్టి వినియమములను చేయవచ్చును.

వార్షిక నివేదిక. 31. (1) పరిపాలనా బోర్డు ఆదేశముల క్రింద ఇతర విషయములతో పాటుగా విశ్వవిద్యాలయ లక్ష్యములను నెరవేర్చు దిశగా తీసుకొనబడిన చర్యలతో కూడిన వార్షిక నివేదికను తయారు చేయవలెను.

(2) అట్లు తయారు చేయబడిన వార్షిక నివేదిక, పరినియమములచే విహిత పరచబడినట్టి తేదీన గాని లేదా అంతకు ముందుగా గాని విజిటరుకు సమర్పించవలెను.

(3) అట్లు తయారు చేయబడిన వార్షిక నివేదిక యొక్క ప్రతిని సభ్య దేశములకు సమర్పించవలెను మరియు విశ్వవిద్యాలయ వైబ్‌సైట్‌లో కూడా ప్రదర్శించవలెను.

వార్షిక లెక్కలు మొదలగునవి. 32. (1) పరిపాలనా బోర్డు ఆదేశముల మేరకు విశ్వవిద్యాలయపు వార్షిక లెక్కలు మరియు ఆస్తి అప్పుల పట్టికను (బ్యాలెన్సు షీటును) తయారు చేయవలెను మరియు పదిహేను నెలలకు మించనట్టి అంతరావధులతో కనీసము సంవత్సరానికి ఒకసారి అయినను దానిని భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుచే తనిఖీ (ఆడిటు) చేయించవలెను.

(2) పరిపాలనా బోర్డు యొక్క పరిశీలనాంశములు ఏవేని వున్నట్లయితే వాటితో పాటు తనిఖీ (ఆడిటు) నివేదికతో కూడిన లెక్కల ప్రతినొకదానిని విజిటరుకు సమర్పించవలెను.

(3) వార్షిక లెక్కలపై విజిటరు చేసిన ఏవేని పరిశీలనాంశములను పరిపాలనా బోర్డు దృష్టికి తీసుకురావలెను మరియు అట్టి పరిశీలనలపై పరిపాలనా బోర్డు యొక్క అభిప్రాయాలు ఏవేని వున్నచో, వాటిని విజిటరుకు సమర్పించవలెను.

(4) తనిఖీ (ఆడిటు) నివేదికతో పాటు వార్షిక నివేదిక మరియు వార్షిక లెక్కల ప్రతిని విజిటరుకు సమర్పించినట్లుగానే కేంద్ర ప్రభుత్వమునకు కూడా సమర్పించవలెను మరియు కేంద్ర ప్రభుత్వము వాటిని వీలైనంత త్వరితముగా పార్లమెంటు యొక్క ఉభయసదనముల సమక్షమున ఉంచవలెను.

(5) పార్లమెంటు యొక్క ఉభయ సదనముల సమక్షమున ఉంచిన తరువాత తనిఖీ (ఆడిటు) చేయబడిన వార్షిక లెక్కలను భారత ప్రభుత్వ రాజ పత్రములో ప్రచురించవలెను.

(6) తనిఖీ (ఆడిటు) చేయబడిన వార్షిక లెక్కల ప్రతిని సభ్యదేశములకు కూడా సమర్పించవలెను.

33. (1) విశ్వవిద్యాలయము యొక్క ప్రతి ఉద్యోగి వ్రాతమూలకమైన కాంట్రాక్టు క్రింద నియమించబడవలెను. దానిని విశ్వవిద్యాలయము వద్ద ఉంచ వలెను మరియు దాని యొక్క ప్రతిని సంబంధిత ఉద్యోగికి అందచేయవలెను. ఉద్యోగుల సేవా షరతులు.

(2) విశ్వవిద్యాలయము మరియు ఎవరేని ఉద్యోగి మధ్యన కాంట్రాక్టు విషయములో ఏర్పడిన ఏదేని వివాదమును ఉద్యోగి అభ్యర్థన మేరకు, పరిపాలనా బోర్డుచే నియమించబడిన సభ్యుడు ఒకరు, సంబంధిత ఉద్యోగిచే నామనిర్దేశము చేయబడిన సభ్యుడు ఒకరు మరియు విజిటరుచే నియమించ బడిన నిర్ణాయకునితో కూడిన మధ్యవర్తిత్వ ట్రిబ్యునలుకు నిర్దేశించవలెను.

(3) ట్రిబ్యునలు యొక్క నిర్ణయము అంతిమమైనదై ఉండును మరియు ట్రిబ్యునలుచే నిర్ణయించబడిన విషయమునకు సంబంధించి ఏ సివిలు న్యాయ స్థానములోను ఎటువంటి దావాను వేయరాదు.

(4) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఉద్యోగి చేసిన ప్రతి అభ్యర్థన మధ్య వర్తిత్వ మరియు రాజీ చట్టము, 1996 యొక్క అర్థము లోపల ఈ పరిచ్ఛేదపు నిబంధనలపై మధ్యవర్తిత్వమునకు సమర్పించినట్లుగా భావించవలెను.

(5) ట్రిబ్యునలు యొక్క పనిని క్రమబద్ధీకరించు ప్రక్రియ, పరినియమములచే విహిత పరచబడ వలెను.

విద్యార్థులపై క్రమశిక్షణాత్మక కేసులలో అపీలు మరియు మధ్య వర్తిత్వ ప్రక్రియ.

34. (1) వైస్-ఛాన్సలరు, క్రమ శిక్షణాత్మక కమిటీ లేక సందర్భాను సారముగా పరీక్ష కమిటీ యొక్క ఉత్తర్వులు లేక తీర్మానము ద్వారా విశ్వవిద్యాలయ జాబితాల నుండి పేరు తొలగించబడి, ఒక సంవత్సరమునకు మించి విశ్వవిద్యాలయము యొక్క పరీక్షలకు హాజరు అగుట నుండి నిషేధించబడిన ఎవరేని విద్యార్థి లేక పరీక్ష అభ్యర్థి, అట్టి ఉత్తర్వులు లేక అట్టి తీర్మాన ప్రతిని అతను అందుకొనిన తేదీ నుండి పది దినముల లోపల పరిపాలనా బోర్డుకు అపీలు చేసుకొనవచ్చును మరియు పరిపాలనా బోర్డు, వైస్-ఛాన్సలరు లేక సందర్భానుసారముగా కమిటీ యొక్క నిర్ణయమును ఖాయ పరచవచ్చును, మార్చ వచ్చును లేక వ్యతిరేకించ వచ్చును.

(2) ఒక విద్యార్థిపై విశ్వవిద్యాలయము తీసుకున్న ఏదేని క్రమ శిక్షణా చర్య నుండి ఉత్పన్నమైన ఏదేని వివాదమును అట్టి విద్యార్థి యొక్క అభ్యర్థనపై మధ్య వర్తిత్వ ట్రిబ్యునలుకు నిర్దేశించవలెను మరియు 33వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదములు (2), (3), (4) మరియు (5)ల యొక్క నిబంధనలను, వీలైనంత మేరకు ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద చేసిన నిర్దేశమునకు వర్తింప చేయవలెను.

అపీలు చేయుటకు గల హక్కు

35. ఈ చట్టములో ఏమున్నప్పటికినీ, విశ్వవిద్యాలయము లేక అధ్యయనాల విద్యా కేంద్రం లేక కేంద్రం లేక విశ్వవిద్యాలయముచే నిర్వహించబడు లేక వాటి యొక్క విశేషాధికారములకు అనుమతింప బడిన సంస్థ యొక్క ప్రతి ఉద్యోగి లేక విద్యార్థి, విశ్వవిద్యాలయము యొక్క ఎవరేని అధికారి లేక ప్రాధికార సంస్థ లేక అధ్యయనాల విద్యా కేంద్రం లేదా కేంద్రం లేదా సందర్భాను సారముగా

సంస్థ యొక్క ప్రిన్సిపాలు యొక్క నిర్ణయముపై పరినియమములచే విహితపరచ బడునట్టి సమయము లోపల పరిపాలనా బోర్డుకు అపీలు చేసుకొనుటకు హక్కు కలిగి ఉండును మరియు అందు మీదట అపీలు చేయబడిన నిర్ణయమును పరిపాలనా బోర్డు ఖాయపరచవచ్చును, మార్చవచ్చును లేక వ్యతిరేకించవచ్చును.

36. విశ్వవిద్యాలయము, దాని ఉద్యోగుల లాభదాయకము కొరకు అట్టి రీతిలో మరియు పరినియమములచే విహిత పరచబడినట్టి నిబంధనలకు అధ్యధీనమై తాను సబబని భావించినట్టి రీతిలో భవిష్య నిధిని లేక పింఛను నిధిని ఏర్పాటు చేయవలెను లేక అట్టి భీమా పథకమును కల్పించవలెను. — భవిష్య నిధి మరియు పింఛను నిధులు.

37. ఎవరేని వ్యక్తి సక్రమంగా నామనిర్దేశము చేయబడినాడా లేక నియమించబడినాడా లేక విశ్వవిద్యాలయము యొక్క ఏదేని ప్రాధికార సంస్థకు లేక ఇతర నికాయమునకు సభ్యుడగుటకైన అర్హతను కలిగి ఉన్నాడా అను వాటిపై, ఏదేని సందేహము ఏర్పడిన యెడల, ఆ విషయమును విజిటరుకు నిర్దేశించవలెను, దానిపై అతని నిర్ణయము అంతిమమైనదై యుండును. — ప్రాధికారుల మరియు నికాయముల ఏర్పాటు కొరకైన వివాదములు.

38. విశ్వవిద్యాలయము యొక్క ఏదేని ప్రాధికార సంస్థ లేదా ఇతర నికాయము యొక్క (పదవీ రీత్యా సభ్యులు కాని) సభ్యులలో ఏర్పడిన అన్ని ఆకస్మిక ఖాళీలను వీలైనంత త్వరగా, ఖాళీ ఏర్పడిన స్థానములలో నికాయముచే వ్యక్తిని నియమించుట. నామనిర్దేశము చేయుట లేదా కో-ఆప్ట్ చేయుట ద్వారా భర్తీ చేయవలెను. ఆ విధముగా నియమించ బడిన, ఎంపిక చేయబడిన లేక కో-ఆప్ట్ చేయబడిన వ్యక్తి, అతను ఎవరి స్థానములో భర్తీ చేయబడినాడో అట్టి సభ్యునిగా వుండెడి మిగిలిన కాలావధి పాటు అట్టి ప్రాధికార సంస్థ లేక నికాయపు సభ్యునిగా కొనసాగును. — ఆకస్మిక ఖాళీలను భర్తీ చేయుట.

39. విశ్వవిద్యాలయ సభ్యులలో ఖాళీ లేక ఖాళీలు ఉన్నంత మాత్రమున, విశ్వవిద్యాలయము యొక్క ఎవరేని ప్రాధికారి లేక ఏదేని ఇతర నికాయము యొక్క ఏదేని చర్య లేక ప్రొసీడింగులు శాసన మాన్యతను కోల్పోవు. — ఖాళీలు ఉండుట వలన ప్రాధికార సంస్థల లేదా నికాయముల యొక్క ప్రొసీడింగులు శాసన మాన్యతను కోల్పోవకుండుట.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

40. ఈ చట్టము, పరినియమములు లేక అధినియమముల యొక్క ఏవేని నిబంధనల ననుసరించి సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేని విషయమునందైనను విశ్వవిద్యాలయము యొక్క ఎవరేని అధికారి లేక ఇతర ఉద్యోగి పై ఎట్టి దావా లేక ఇతర శాసనిక చర్యలు ఉండవు.

ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

41. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలు పరచుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వము భారత రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కానట్టి విధముగా ఆ ఇబ్బందిని తొలగించుట అవసరమని లేక ఉపయుక్తమని భావించినట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభములోనికి వచ్చినప్పటి నుండి మూడు సంవత్సరములు ముగిసిన తరువాత ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఏ ఉత్తర్వును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వు అది చేయబడిన తరువాత వీలైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో ఉంచవలెను.

పరినియమములను, అధినియమములను మరియు వినియమములను అధికారిక రాజపత్రములో ప్రచురింపజేయుట మరియు పార్లమెంటు సమక్షమున ఉంచుట.

42. (1) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి పరినియమము, అధినియమము లేక వినియమము భారత రాజపత్రములో ప్రచురించవలెను మరియు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచవలెను.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి పరినియమము, అధినియమము లేక వినియమమును అది చేయబడిన తరువాత వీలైనంత వెంటనే పార్లమెంటు అధివేశనములో నున్నప్పుడు దాని యొక్క ప్రతి సదనము సమక్షములో, మొత్తము ముప్పది దినముల కాలావధి పాటు ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు అనుక్రమ అధివేశనములలోగాని చేరియుండ వచ్చును; మరియు దానిని అట్లు ఉంచిన అధివేశనముగాని, దాని

అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియు లోపల ఉభయ సదనములు, ఆ పరినియమములో, అధినియమములో లేక వినియమములో ఏదేని మార్పు చేయుటకు అంగీకరించిన యెడల లేక ఆ పరినియమము, అధినియమము లేక వినియమమును చేయరాదని అంగీకరించిన యెడల అటు తరువాత ఆ పరినియమము, అధినియమము లేక వినియమము అట్టి మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భాను సారముగా ప్రభావ రహితమగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని, ఆ పరినియమము, అధినియమము లేక వినియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

43. ఈ చట్టము మరియు పరినియమములలో ఏమున్నప్పటికినీ,- పరివర్తన కాలిక నిబంధనలు.

(ఏ) మొదటి రిజిస్ట్రారు మరియు మొదటి విత్తీయ అధికారి పరిపాలనా బోర్డుచే నియమించబడవలెను మరియు అటువంటి ప్రతి ఒక్క అధికారి మూడు సంవత్సరముల కాలావధి పాటు పదవిలో ఉండవలెను;

(బి) మొదటి అధ్యాయనాల విద్యా కేంద్ర బోర్డు, పరిపాలనా బోర్డు ద్వారా నామనిర్దేశము చేయబడునట్టి పదకొండు మందికి మించని సభ్యులతో కూడి ఉండవలెను మరియు వారు మూడు సంవత్సరముల కాలావధి పాటు పదవిలో ఉండవలెను;

(సి) మొదటి విద్యావిషయక పరిషత్తు, పరిపాలనా బోర్డు ద్వారా నామనిర్దేశము చేయబడునట్టి పందొమ్మిది మందికి మించని సభ్యులతో కూడి ఉండవలెను మరియు వారు మూడు సంవత్సరముల కాలావధి పాటు పదవిలో ఉండవలెను:

అయితే పై పదవులలో లేక ప్రాధికారములలో ఏదేని ఖాళీ ఏర్పడినచో దానిని పరిపాలనా బోర్డుచే నియామకము లేక సందర్భానుసారముగా

నామనిర్దేశము ద్వారా భర్తీ చేయవలెను మరియు ఆ విధముగా నియమించబడిన లేక నామనిర్దేశము చేయబడిన వ్యక్తి, అట్టి పదవి ఏర్పడక పోయినట్లయితే, అతడు ఎవరి పదవిలో నియమించబడినాడో లేక నామనిర్దేశము చేయుబడినాడో ఆ అధికారి లేక సభ్యుడు ఎంత వరకు పదవిలో ఉండెడివాడో, అంత వరకు పదవిని నిర్వహించవలెను.

నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2007 యొక్క రద్దు.
బీహారు చట్టము 2007లోని 18వది.

44. (1) నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2007ను ఇందు మూలముగా రద్దు చేయడమైనది.

(2) అట్టి రద్దులో ఏమి ఉన్నప్పటికినీ,–

(ఎ) నలందా విశ్వవిద్యాలయ చట్టము, 2007 క్రింద చేసిన అన్ని నియామకములు, జారీ చేసిన ఉత్తర్వులు, ప్రదత్తము చేసిన డిగ్రీలు మరియు ఇతర విద్యా విషయక గౌరవములు, ప్రదానములు చేసిన డిప్లొమాలు మరియు ధృవీకరణ పత్రములు మంజూరు చేసిన ప్రత్యేక హక్కులు లేదా చేసిన ఇతర విషయాలు ఈ చట్టపు తత్సమానమైన నిబంధనల క్రింద చేయబడిన, జారీ చేయబడిన, ప్రదత్తము చేయబడిన, ప్రదానము చేయబడిన, మంజూరు చేయబడిన లేదా చేసినవిగా భావించవలెను, మరియు ఈ చట్టము లేదా పరినియమముల ద్వారా లేదా వాటి క్రింద ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప అది ఈ చట్టము లేదా పరినియమముల క్రింద చేయబడిన ఏదేని ఉత్తర్వు ద్వారా రద్దు చేయబడునంత వరకు అమలులో కొనసాగును; మరియు

(బి) ఈ చట్టము ప్రారంభానికి ముందు జరిగిన ఉపాధ్యాయుల నియామకము లేదా పదోన్నతి కొరకైన ఎంపిక కమిటీల యొక్క ప్రొసీడింగులన్నీ మరియు అట్టి ఎంపికల కమిటీల సిఫారసుల విషయములో పరిపాలనా బోర్డు తీసుకున్న అన్ని చర్యలు, ఈ

చట్టము ప్రారంభానికి ముందు వాటి ప్రాతిపదికపై నియామక ఉత్తర్వులు ఆమోదించనపుడు, ఈ చట్టము ద్వారా మార్పు చేసిన ఎంపిక పద్ధతి వున్నప్పటికిని అవి చెల్లుబాటైనట్లుగా భావించవలెను, అయితే, అట్టి పెండింగు ఎంపికలకు సంబంధించి తదుపరి ప్రొసీడింగును ఈ చట్టం నిబంధనలననుసరించి తీసుకొనవలెను మరియు విజిటర్ ఆమోదముతో సంబంధిత ప్రాధికారులు ప్రతికూలమైన నిర్ణయము తీసుకుంటేనే తప్ప, అట్టి ప్రారంభానికి సరిగా ముందు ఉన్న దశ నుండి కొనసాగవలెను.